


ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

# ★ బహువ్రీహి ★

తెలుసుకు రావలిసిందని పంపించాడు అతడు తిరిగి వచ్చేవరకు అర్ధరాత్రిదాకా అలాగే మేలుకుని కూర్చున్నాడు

అర్ధరాత్రివేళ భీమేశ్వరశర్మ తిరిగి వచ్చాడు అతడింకా సమీపానికి రాకుండానే విద్యానాథుడతణ్ణి ప్రశ్నించాడు:

"ఏమిటి బాబూ! ఏం జరిగింది?"

"జరగకూడనిదే జరిగింది! వేతాళ నాయనిం గారు ఎన్ని గడియలు మహారాజ సన్నిధినే ఉండిపోతున్నారట! రాజదర్శనమైనా దొరకవచ్చునుగాని వేతాళనాయనిం గారి దర్శనం దొరకదంటున్నారు."

"అంతేనా!"

"అంతేనండి!"

"ఆ కరణం ఏమంటున్నాడోయ్!"

"సామియామాత్యుని మాటేనా చూరకేది! తన అనుమతిలేనిదే వేతాళనాయనిం గారి దర్శనానికికూడా ఎవ్వరినీ పోనివ్వడం లేదు! ప్రత్యేకంగా అతడలాగ మనమీద కత్తికట్టినప్పుడిక మనమేం చెయ్యగలం?"

"సరే, అబ్బాయీ! అనవసరంగా నీ వేలుపడి దిగులు పడకు! ఇంతదూరం వచ్చి వట్టి చేతుల్తో తిరిగిపోతామా!"

"మీరేదైనా సాహసానికి దిగితేమాత్రం వ్యవహారం ప్రతిఘటించి రాగాన పడుతుంది కొంచెం జాగ్రత్తగా ఆలోచించండి!"

"సరేగాని అస్కంధావారం ఇక్కడికెంతదూరం?"

"ఎంతో నాకు కూత వేటుదూరం కంటె ఎక్కువ ఉండదు."

"గుడారానికి చుట్టూ కావలివాళ్లున్నారా!"

"ఏరో ఉన్నారక్కడక్కడ."

"ద్వారంలోనో!"

"చాలామందే ఉన్నారు" అని మహేశ్వర శర్మ నెమ్మదిగా ఆవలించి ఒక చిటిక వేశాడు

"పాపం నీకు నిద్ర వస్తూండిలా ఉంది పోయిపడుకో!" "మీరొక్కరు అలాగ ఏకాకిగా కూర్చుని మథనపడుతూంటే నాకు మాత్రం కునుకుపడుతుందా!" అన్నాడు భీమేశ్వర శర్మ

"కాదు! కాదు! నేను నువ్వు మళ్ళీ బాగా తెల్లవారు ఝామునే లేవాలి వెళ్ళి పడుకో!"

విద్యానాథుడలాగెందుకన్నాడో భీమేశ్వర శర్మకు తెలియలేదు అడగడానికి ధైర్యం చాలక, అడక్కుండా వెళ్ళిపోవడానికి కాళ్లు రాక అలాగే నిలబడిపోయాడు

"ఇదిగో! నేను పడుకున్నానులే! నువ్వు పోయి పడుకో!"

అని విద్యానాథుడతన్ని పంపించి వేశాడు అలాగే కూర్చుని ఏదో తీవ్రాలోచనలో పడ్డాడు కొంత సేపటి తరువాత అతనికేదో స్ఫురించింది ఆ స్ఫురణలో అతని పెదవిపై మెరుపువంటి చిరునవ్వొక్కమారు తళుక్కుమని మెరిసింది!

## 3

విశ్వేశ్వరాగ్రహారం అంతా గాఢనిద్రలో మునిగింది కార్తీకమాసం పొగమంచు అగ్రహారం మీద తెల్లని వస్త్రంలా పరుచుకుంది కాని అప్పుడే చంద్రాస్తమయం అయింది క్రమక్రమంగా చీకటి నలుపు మూలలా ఆవరించుకుంది మరి కొంతసేపటికి కొక్కొరో! కో! అని కోడి కూత వినిపించింది

ప్రతి పక్షపు మహారాజు స్కంధావారం లోని వంది మాగధులు మేలుకొలుపులు ప్రారంభించారు వారి గొంతులతో ఇంకా మరికొన్ని కొక్కొరోకోల ధ్వనులు బాగా ప్రతిధ్వనించాయి అలానొక గడియగా నిపోగానే వందిమాగధుల

(66 వ పేజీ చూడండి)

